**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 14 ఫిబ్రవరి, 2019.

**రైతులకు పెట్టుబడి సాయం రు.25 వేలు చెల్లించాలి.**

రైతులను ఆదుకోవడానికి బడ్జెట్‌లో ప్రకటించిన అన్నదాతా సుఖీభవ పథకానికి కేబినెట్ ఆమోదించిన విధి విధానాలు రైతులకు ఏ మాత్రం ప్రయోజనకరంగా లేవు. ప్రకటించిన మొత్తం ఒకే దఫాగా ఇవ్వాలని, ఈ సాయం కౌలుదారులందరికీ కూడా అదే సమయంలో ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్రం 5 ఎకరాలలోపు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రు.6 వేలు ప్రకటించిన సాయాన్ని ఎద్దేవా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదు. కేంద్రం ఇచ్చే రు.6 వేలకు తోడు తాను మరో రు.4 వేలు ఇస్తాననడం నేడు వ్యవసాయం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించజాలదు. ఇది కేవలం ఎన్నికల కోసం రైతులను మోసం చేయడానికి ప్రకటించిన పథకమే. పైగా 25 లక్షల పైచిలుకు ఉన్న కౌలుదారులకు ఈ పథకంలో ఎటువంటి ప్రతిపాదనలు చేయకపోగా భవిష్యత్తులో ఆలోచిస్తామని చెప్పడం కౌలు రైతులను అన్యాయం చేయడమే. రైతులు అప్పుల పాలు కావడానికి ప్రధాన కారణం సాగు పెట్టుబడులు లేకపోవడం. రాష్ట్రంలో సాగుభూమిలో 39 శాతాన్ని ఆక్రమించిన వరికి రైతులు ఎకరాకు సుమారు రు.30 వేలు ఖర్చు పెడుతుంటే చంద్రబాబు, మోడీ ప్రభుత్వాలు కలిపి సంవత్సరానికి కమతానికి రు.10వేలు ఇస్తామని చెప్పడం ఓట్ల కోసం చేస్తున్న గారడీనే.

ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రైతుల ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడానికి కనీసం ఎకరాకు రు.10 వేలు కేటాయించాలి. సన్న, చిన్నకారు రైతులకు రు.25 వేల వరకు ఇవ్వాలి. కానీ ప్రభుత్వాలు 5 ఎకరాలు ఉన్న కుటుంబానికి కూడా రు.10 వేలే ఇస్తామంటున్నాయి. అదీ మూడు దఫాలుగా చెల్లిస్తామంటున్నారు. అంటే ఎకరానికి సీజన్‌కు ప్రభుత్వం ఇచ్చే సాయం రు.1000 మాత్రమే. ఇది రైతుల కష్టాలను ఏమాత్రం నివారించలేదు. కాబట్టి అన్నదాతా సుఖీభవ పథకం క్రింద రైతులకిచ్చే పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రు.10 వేలు చొప్పున సన్న, చిన్నకారు రైతులకు రు. 25 వేల వరకు పెంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి